
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## సామూహిక వరలక్ష్మీ వ్రతం



**బుచ్చి ఆగష్టు 18 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని సామాజిక సమరసతా వేదిక ఆద్వర్యంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 30 మంది మహిళలు వ్రతంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమరసతా వేదిక కార్యదర్శి గండికోట సుధీర్‌కుమార్ మాట్లాడుతు సామూహిక పూజకి, ప్రార్దనకి బలం ఎక్కువ అని చెప్పారు. సమాజంలో అందరూ సామూహికంగా కుల మతబేధాలు మరిచి వ్రతాలు పూజలు, పండుగలు పాల్గోన్నప్పుడే మనదేశం కలిసికట్టుగా ఉంటుందని అన్నారు. ఈకార్యక్రమంలో పూజా కార్యక్రమాన్ని నారాయణస్వామి నిర్వహించారు. సమరసతావేదిక బుచ్చిరెడ్డిపాళెం అద్యక్షులు తిప్పావఝ్జల నరిసింహమూర్తి, సిద్దాంతి నరసింహరావు, జిల్లా అద్యక్షులు నేలనూతల శ్రీదర్, స్దానిక మహిళలు, నాగేశ్వరమ్మ, పద్మ లక్ష్మీ తదితరులు పాల్గోన్నారు.

## తెల్లరాయి అక్రమ తవ్వకాలపై పోలీసుల దాడులు



**సైదాపురం, ఆగష్టు 18, ప్రభాతవార్త** మండల పరిధిలోని అనంతమడుగు- లింగసముద్రం శివారులో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ తెల్లరాయి తవ్వకాలు నిర్వహిస్తున్న వాహనాలపై సైదాపురం ఎస్సై చల్లా వాసు ఆయన సిబ్బంది గురువారం అర్ధరాత్రి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఒక జేసీబీ మిషన్, టిప్పర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై చల్లా వాసు మాట్లాడుతూ మండల పరిధిలోని లింగసముద్రం, అనంతమడుగు పరిసర ప్రాంతంలో తెల్లరాయి అక్రమంగా యంత్రాలతో తవ్వుతున్నారన్న సమాచారం రావడంతో అర్ధరాత్రి దాడులు నిర్వహించామని తెలిపారు. దీంతో ఒక జేసీబీ, ఒక టిప్పర్‌ను సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. మండలంలో ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఎవరైనా అక్రమమైనింగ్, తెల్లరాయి తవ్వకాలు నిర్వహిస్తే వారిపైకఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. హెడ్‌కానిస్టేబుల్ నారయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటరు జాబితాను పక్కా రూపొందించాలి



**నెల్లూరు ఆగస్టు 18, ప్రభాతవార్త-వైద్యం** ఓటరు జాబితాను పక్కాగా నిర్వహించాలని లేనిపక్షంలో కేంద్ర ఎన్నికల కమిషన్ వద్దకు వెళ్ళేందుకు సిద్ధమౌతున్నామని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ ఓటరు జాబితాల వెరిఫికేషన్, మార్పులు, చేర్పులకు ఎన్నికల కమిషన్ జూలూ 21నుంచి ఆగస్టు 21 వరకు అవకాశం ఇచ్చిందన్నారు. జీవో డోర్ నంబర్ తో ఒకే ఇంటిలో వందల ఓట్లు వెలుగుచూడడం, ఒకే వ్యక్తి పేరు పలు జాబితాల్లో ఉండటం, చనిపోయిన వారి ఓట్లను తొలగించకపోవడం లాంటి అనేక లోపాలు వెలుగుచూసిన కొన్ని రాష్ట్రాల్లో ఈసీ ప్రక్షాళన ప్రక్రియ చేపట్టిందన్నారు. బిఎల్ఓలతోపాటు రాజకీయపార్టీల నుంచి బూత్‌లెవల్ ఏజెంట్లను కూడా జాబితాల వెరిఫికేషన్‌లో పాల్గొనవచ్చని అధికారులు తెలిపారు. వాలంటీర్లను వెరిఫికేషన్ సంబంధం లేకుండా చూడాలన్నారు. కొంతమంది బిఎల్ఓలు నిజాయితీగా ఉంటే మరి కొంతమంది వైసీపీ నేతల ఇళ్ళలో కూర్చుని తయారు చేస్తున్నారన్నారు. చనిపోయిన వారి పేర్లను తొలగించేందుకు బిఎల్ఓకు అధికారం లేకపోతే ఒక ఎన్నికల కమిషన్ నిబంధనలు ఎందుకన్నారు. వెరిఫికేషన్ పూర్తి అయిన తరువాత ప్రతి జాబితాను సంబంధిత కార్యాలయాల వద్ద ప్రచురిచాల్సిందేనన్నారు. మా అభ్యంతరాలను పరిగణలోకి తీసుకున్న తరువాతే తుది జాబితాను విడుదల చేయాలన్నారు. లేనిపక్షంలో ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్తామని ఆయన హెచ్చరించారు.

## 33వ డివిజన్ స్ధానిక సమస్యలను పరిశీలించిన మేయర్ స్రవంతి జయవర్ధన్



**నెల్లూరు కార్పొరేషన్, ఆగష్టు 18, ప్రభాతవార్త** నెల్లూరు నగర పాలకసంస్థ పరిధిలోని 33వ డివిజన్ నేతాజీ నగర్, వెంగళరావు నగర్ ప్రాంతాలలోని స్థానిక సమస్యలను మేయర్ స్రవంతి జయవర్ధన్ శుక్రవారం పరిశీలించారు. డివిజన్ కార్పొరేటర్ కరణం మంజుల నాయుడు, ఇన్‌ఛార్జి కరణం హజరత్ నాయుడులతో కలిసి డివిజన్ నందు నేతాజీ నగర్ 6వ వీధి, వెంగళరావు నగర్, తాతయ్య బడి పరిసర వీధులలో పర్యటించి స్థానిక ప్రజలతో మేయర్ ప్రత్యక్షంగా మాట్లాడుతూ వివిధ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సూచనల మేరకు స్థానిక 33వ డివిజన్ నేతాజీ నగర్, వెంగళరావు నగర్‌లను పర్యటించడం జరిగిందన్నారు. స్థానికంగా పలు చోట్ల మురుగునీరు ప్రవహించేందుకు డ్రెయిన్ కాలువలు, వాటికి అనుసంధానంగా కల్వర్టుల నిర్మాణాలు అత్యంత ప్రధానమైన మౌళిక సదుపాయంగా గుర్తించామని తెలిపారు. డ్రెయిన్ కాలువలు లేక ప్రస్తుతం వివిధ ప్రాంతాల్లో మెరుగు నీరు నిల్వ ఉండి దోమల వ్యాప్తికి కారణమవుతోందని స్థానికులు తమ దృష్టికి తీసుకువచ్చారని పేర్కొన్నారు. నగరపాలక సంస్థ అధికారులతో మాట్లాడి తీసుకువచ్చారని పేర్కొన్నారు. నగరపాలక సంస్థ అధికారులతో మాట్లాడి అవసరమైన చోట డ్రెయిన్ కాలువలు, కల్వర్టుల నిర్మాణాలను ప్రారంభించేలా కృషి చేస్తామని మేయర్ తెలియజేశారు. తాతయ్య బడి సమీపంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నుంచి ప్రమాదాలు వాటిల్లకుండా ప్రజలకు రక్షణ కల్పించేందుకు అవసరమైన రక్షణ కంచె ఏర్పాటు చేసేందుకు విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని మేయర్ స్పష్టం చేశారు. స్థానికంగా ఉన్న ఏ సమస్యలైనా తమ దృష్టికి కాని, స్థానిక కార్పొరేటర్, ఇన్‌ఛార్జి దృష్టికి తీసుకువస్తే వేగవంతంగా పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటామని ప్రజలకు మేయర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ అధికారులు, సచివాలయ కార్యదర్శులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ గంగా అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ మహాకుంభాబిషేకం మహోత్సవం



**బుచ్చి ఆగష్టు 18 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలో షుమారు 130 సంవత్సరాలు పైన చరిత్ర కలిగిన శ్రీ గంగా అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయ మహాకుంభాభిషేక మహోత్సవం ఈనెల 19 నుండి అత్యంత వైభవంగా ప్రారంభం అవుతున్నట్లు కార్యనిర్వహణాధికారి ఎస్. నవీన్‌కుమార్, అతి _పల్లి కృష్ణమోహన్‌రెడ్డి తెలిపారు. అర్చకస్వాములు, అర్చకవైభవ ప్రపూర్ణ గుడ్లూరు ఫణికుమార్ శర్మ, గుడ్లూరు సురేష్‌బాబుశర్మ పూజా కార యక్రమాలు నిర్వహించనున్నారు. యాజ్ఞీకులుగా శైవాగమ వైభవరత్న ద్విశాతాధిక ప్రతిష్టాచారు యలు నూతలపాటి సుబ్బయ్య శాస్త్రి వ్యవహారించనున్నారు. 19 వ తేది ఉదయం 8.05 గంటల నుండి విఘ్నేశ్వర పూజతో కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. 20 వ తేది పలు హోమాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 21 వ తేది ఉదయం 10 గంటల15 నిమిషాలకు మహాకుంభాభిషేకం, అవభృదస్నానం, స్వామి అమ్మవార్ల దివ్యదర్శనం, యజ్ఞపాయస వితరణ, అనంతరం శ్రీశ్రీశ్రీ గంగా అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వరస్వామి లీలా వినోదం, అన్న ప్రసాద వితరణ, రాత్రికి స్వామి వారు శేషవాహనంపై గ్రామోత్సవంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈకార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గోని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

## మాలకొండ హుండీ ఆదాయం రూ.1.03 కోట్లు

**వలేటివారిపాలెం ఆగస్టు 18, ప్రభాతవార్త** మండలంలోని మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామివారికి జూన్, జూలై, ఆగస్టు మూడు మాసాలలోని 11 శనివారాలలో ఆలయ హుండీల ద్వారా రూ.1,03,02,637ల మేర ఆదాయ సమకూరింది. ఆలయ కమీషనర్ కె.బి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం సుమారు 30మంది ఆలయ సిబ్బంది ఈ హుండీలను లెక్కించారు. కందుకూరు జనార్దనస్వామి దేవాలయ ఈవో వి.బైరాగి చౌదరి ఈ లెక్కింపు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. కందుకూరు డీఎస్పీ రామచంద్రన్, ఎస్సై మహేంద్రనాయక్‌లు శాంతి భద్రతలను పర్యవేక్షించారు. కందుకూరు ఏక్సిస్ బ్యాంక్ మేనేజర్ సమీర్‌కుమార్‌తోపాటు ఆలయ అధికారులు శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ప్రారంభమైన గొలగమూడి ఆరాధన మహోత్సవాలు



**వెంకటాచలం ఆగస్టు 18 ప్రభాతవార్త** ప్రముఖ పుణ్య క్షేత్రమైన గొలగమూడి భగవాన్ వెంకయ్య స్వామి 41 వ ఆరాధన మహోత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభమైనాయి. వారం రోజులు పాలు ఆరాధన ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. రాష్టాలు నుంచి కాకుండా ఇతర రాష్ట్రాలు అదిక సంఖ్యలో భక్తులు గొలగమూడికి చేరుకోని ఆరాధన ఉత్సవాలు తిలకిస్తారు. భక్తులు దృష్టిలో ఉంచుకోని అశ్రమ కమిటి అన్ని ఏర్పాట్లును సర్వం సిద్ధం చేశారు. నెల్లూరు ఆర్‌టిసి డిపో నుంచి బస్సులను ఏర్పాటు చేశారు. తాగునీరు, వసతి గృహలు అన్ని భక్తులకు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవచానీయ సంఘటనలు జరుగకుండా నెల్లూరు రూరల్ డిఎస్పీ విరాంజనేయరెడ్డి ఆద్వర్యంలో సిఐ రామకృష్ణరెడ్డి ఆద్వర్యంలో పోలీసు బందోబస్తులు ఏర్పాటు చేశారు.

**సర్వభూపాల వాహనసేవపై వెంకయ్య దర్శనం**

మెదటి రోజు సర్వభూపాల వాహన సేవపై వెంకయ్య స్వామి ఉంచి ప్రత్యేక పూలతో అలకరించి మేళా, తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ వెంకయ్య స్వామిని గోలగమూడిలో ఊరేగింపు నిర్వహించారు. విఒ భాలసుబ్రహ్మణ్యం కమిటి సభ్యులు అందరుచ కలిసి స్వామికి గుమ్మడి కాయలతో కర్పూర నీరాజనం సమర్పించారు. దారిపోడువునా ఓం నారయణ,, ఆది నారాయణ అంటు భక్త జననడుమ స్వామిని గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. అదిక సంఖ్యలో మహిళలు వెంకయ్య స్వామికి టెంకాయలు సమర్పించి స్వామిని దర్శించుకున్నారు. సర్వ భూపాలన సేవకు ఉభయ కర్తలుగా గొలగమూడి గ్రామస్తులు వ్యవహరించారు ఉత్సవ ముందు చిన్నారు కోలాటాలతో అందరిని అలరించారు. మద్యాహ్నం గొలగమూడి గ్రామస్తులు అన్నదానం నిర్వహించారు.

**కల్పవృక్ష వాహన సేవ** ఆరాదన ఉత్సవాల్లో భాగంగా రాత్రి కల్ప వృక్ష వాహన సేవ వైభవంగా నిర్వహించారు. విద్యుత్ కాంతులు నడుమ వెంకయ్యస్వామిని కల్ప వృక్ష వాహనసేవపైఉంచి గ్రామంలో అత్యంత వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. రాత్రి 9 గంటలకు సత్యహరిచంద్ర నాటకం కృష్ణ చైతన్య రాజమండ్రి నిర్వహించారు. ఆరాధన మహోత్సవాల్లో నేడు, ఉదయం సూర్య ప్రభ వాహన సేవ, ఉభయకర్తలుగా సన్నారెడ్డి కృష్టారెడ్డి, నాయడుపేట, రాత్రి చంద్ర ప్రభ వాహన సేవ ఉభయకర్తలుగా అల్తూరి గిరిష్‌రెడ్డి, లత, మహష్‌రెడ్డి, రాదిక వ్యహరించునున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి వెంకయ్య స్వామిని గ్రామంలో ఉత్సవం నిర్వహించారు.

# వ్యవసాయ సహకార సంఘాల బలోపేతానికి కృషి



**నెల్లూరు, ఆగస్టు18 ప్రభాతవార్త-విద్య** రాష్ట్రంలో రైతుల విస్తృత ప్రయోజనాలే లక్ష్యంగా ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘాలను బలోపేతం చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషిచేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సహకారశాఖ, జిల్లా సహకారకేంద్ర బ్యాంకుల సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని స్థానిక టౌన్‌హాల్‌లో ఏర్పాటుచేసిన సహకార సంఘాల అవగాహనసదస్సులో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతు రాష్ట్రంలో మందకొడిగాఉన్న సహకార రంగాన్ని బలోపేతం చెయ్యాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనేక కార్యక్రమాలను చేపట్టారాన్నరు. అనుభవజ్ఞులైన, సమర్ధవంతమైన వ్యక్తులకు ఆయాసంఘాలను చైర్మన్లుగా నియమించారన్నారు. సహకార సంఘాల బోపేతం, రైతులకు ప్రయోజనాలు అందించటమే లక్ష్యంగా నేటి సమావేశం నిర్వహించటం జరిగిందన్నారు. దివంగతముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి బాటలో పయనిస్తూ జగనన్నకూడా రైతుల ప్రయోజనాలకు అనేక కార్యక్రమాలను శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. ఇందులో భాగంగా డిసిసిబి, ఆప్కాబ్, పిఏసీఎస్‌ల బలోపేతానికి, బ్యాకింగ్, ఆడిటింగ్ విభాగాల్లో విశిష్ట అనుభవం కలిగిన వారిని జనరల్‌బాడీలోసభ్యులుగా చేర్చటం జరిగిందన్నారు. రాష్ట్రంలో 13 సహకార బ్యాంకులు ఉండగా 20వేలకు పైగా సహకార సంఘాలు ఉన్నాయన్నారు. జిల్లాలో 78 ప్రాధమిక వ్యవసాయ కొ ఆపరేటివ్ సొసైటీలు ఉన్నాయన్నారు. నష్టాల్లోఉన్న కడప, కర్నూల్లోని సహకార బ్యాంకులతోపాటూ రాష్ట్రంలోని అన్నీ సహకారబ్యాంకులు నష్టాలనుండి ప్రస్తుతం లాభాల బాటలో పయనిస్తున్నాయని, ఇది వైకాపా విజయమేనని స్పష్టంచేశారు. ప్రయివేట్ బ్యాంక్‌లకు దీటుగా సెంట్రల్‌బ్యాంక్ ను అబివృద్ధి చేశామని, ఇందులో భాగంగా డిజిటలైజేషన్, శిక్షణ, హెచ్‌ఆర్ పాలసీ, వాటిని ప్రవేవపెట్టడం జరిగిందన్నారు. ఈ క్రాప్ ఆదారంగా రైతులకు పారదర్శకంగా రుణాలు మంజూరు చేస్తున్నామని తెలిపారు. నెల్లూరు సెంట్రల్‌బ్యాంక్ ఆధ్వర్యంలో ఇప్పటికే 100 ఏటిఎం లను ప్రారంబించామని, ప్రతి మేజర్ గ్రామ పంచాయితీలో బ్యాంకు శాఖను ఏటిఎం కేంద్రాన్ని ఏర్పాటుచేయనున్నామన్నారు. సివిల్‌సప్లై వ్యవస్థ ద్వారా రైతులకు రావాల్సిన నగదును త్వరలోనే అందేలా చేస్తామన్నారు. అనంతరం పలువురు రైతులు మంత్రి కాకాణిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి, కోపరేటివ్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్ గణేషన్, జాయింట్ రిజిస్ట్రార్ రాధిక సుధా బారతి, ప్రకాశం జిల్లా సహకార శాఖ అధికారి రాజశేఖర్, నాబార్డ్ డిడి ఎం రవిసింగ్, ఎన్‌డిసిబి బ్యాంక్ సిఈఓ శంకర్‌బాబు, సహకార సంఘాల చైర్మన్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి



**నెల్లూరు అర్బన్, ఆగష్టు 18, ప్రభాతవార్త** ఆత్మకూరు నియోజవర్గ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే దృష్టికి వచ్చిన రెవెన్యూ సమస్యలపై, జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన రెవెన్యూ సమస్యల పరిష్కార పురోగతిపై శుక్రవారం ఉదయం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్.. ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ సమక్షంలో ఆత్మకూరు ఆర్డీఓ కరుణకుమారి, ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని తహశీల్దార్లతో సమావేశమై మండలాల వారీగా వచ్చిన దరఖాస్తులు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై క్షుణ్ణంగా సమీక్షించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు ఎమ్మెల్యే నియోజకవర్గంలోని గ్రామాల్లో పర్యటించిన సందర్భంగా శాసనసభ్యులు దృష్టికి వచ్చిన రెవెన్యూ సమస్యలపై, అలాగే జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో రెవెన్యూ శాఖకు సంబంధించి వచ్చిన సమస్యలపై సంబంధిత మండల తహశీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించి నిర్ధేశించిన గడువులోగా త్వరితగతిన పరిష్కరించేలా కృషి చేయాలని తహశీల్దార్లను ఆదేశించారు. గడపగడపకు మన ప్రభుత్వం, జగనన్నకు చెబుదాం కార్యక్రమాల్లో రెవెన్యూకు సంబంధించిన సమస్యలపై ఎక్కువగా దరఖాస్తులు వచ్చాయని, వాటిని నిబంధనల ప్రకారం చేయగలిగినవి త్వరితగతిన పరిష్కరించాలని, పరిష్కారం చేయలేని విషయాలను ఎందుకు పరిష్కారం చేయలేకపోవడం జరుగుచున్నదో సంబంధిత అర్జీదారులకు స్పష్టంగా తెలియజేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని ప్రతి సచివాలయం వారీగా గడపగడపకు మన ప్రభుత్వం, జగనన్నకు చెబుదాం కార్యక్రమం కింద ఎన్ని అర్జీలు రావడం జరిగింది, వాటిలో ఎన్ని పరిష్కరించడం జరిగింది పూర్తి వివరాలతో తదుపరి సమావేశానికి హాజరు కావాలని జిల్లా కలెక్టర్ తహశీల్దార్లను ఆదేశించారు. అసైన్‌మెంట్ భూములకు సంబంధించి పట్టా ఉండి భూమి మీద ఉన్న వారికి, సాగు చేసుకునే వారికి నిబంధన ప్రకారం సబ్ డివిజన్ చేసి పాసుపుస్తకాలు జారీకి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తహశీల్దార్లకు సూచించారు. చుక్కల భూముల జాబితా నుంచి ఇంకా తొలగించని వాటికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపాలన్నారు. సాదా బైనామా కేసులకు సంబంధించి వచ్చిన అర్జీలన్నీ ఈనెల 30వ తేదీ లోపు సంబంధిత వీఆర్‌ఓలు ఆన్‌లైన్‌లో రిజిష్టర్ చేసేలా తహశీల్దార్లు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ అర్జీలకు సంబంధించి ఖచ్చితంగా రిజిష్టర్ నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. రైతులు ఇబ్బంది పడకుండా భూ సమస్యలకు పరిష్కారం చూపిస్తే చాలా వరకు అర్జీలు తగ్గుతాయన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో అలసత్వం వహించకుండా క్షేత్రస్థాయిలో పర్యటించి ఆయా రెవెన్యూ సమస్యల పూర్తి వివరాలను సేకరించి నిబందనల మేరకు త్వరితగతిన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్, తహశీల్దార్లను ఆదేశించారు. శాసనసభ్యులు, అధికారుల దృష్టికి తీసుకువచ్చిన రెవెన్యూ సమస్యలను నూటికి నూరుశాతం పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మండల తహశీల్దార్లకు సమస్యల పరిష్కార విషయంలో అనుమానాలు ఉంటే జాయిర్ కలెక్టర్‌ను సంప్రదించి పరిష్కరించుకోవాలన్నారు. పేదలకు నివేశన స్థలాల పట్టాలు మంజూరుకు సంబంధించి భూ సేకరణ ఎక్కడైనా పెండింగ్‌లో ఉంటే సత్వరం భూసేకరణ సమస్యలను పరిష్కరించేలా తహశీల్దార్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఆత్మకూరు ఆర్డీఓ కరుణకుమారి, ల్యాండ్ సర్వే రికార్డ్స్ ఏడీ హనుమాన్ ప్రసాద్, తహశీల్దార్లు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# యధేచ్చగా తెల్లరాయి ఖనిజం తవ్వకాలు..!



**సైదాపురం, ఆగష్టు 18, ప్రభాతవార్త** సైదాపురం మండలంలో అక్రమ తెల్లరాయి తవ్వకాలు రాత్రి పగలు తేడా లేకుండా యధేచ్చగా జరుగుతున్నాయి. తెల్లరాయి ఖనిజానికి ఇతర ప్రాంతాల్లో మంచి గిరాకీ ఉండటంతో పట్టా, ప్రభుత్వ భూముల్లో కూడా వదలకుండా అక్రమార్కులు యంత్రాలతో సాయంతో ఖనిజాన్ని వెలికితీసి రాత్రిపగలు తేడా లేకుండా అక్రమంగా తెల్లరాయిని తరలించుకుని వెళ్తున్నారు. ప్రభుత్వానికి రూపాయి కూడా రాయితీ చెల్లించకుండా విలువైన అక్రమ తెల్లరాయి తవ్వకాలు నిర్వహిస్తూ కోట్ల రూపాయలను అక్రమార్కులు దోచుకుంటున్నా.. రెవెన్యూ, మైనింగ్ అధికారులు కనీసం అటుకన్నెత్తి చూడకపోవడం పలు విమర్శలకు తావిస్తుంది. మండలంలోని లింగసముద్రం, పెరుమాళ్ళపాడు, జోగిపల్లి, శాగనంరాజుపాలెం, తురిమెర్ల, పిచ్చిరెడ్డిపల్లి, ఊటుకూరు, గులించెర్ల, కృష్ణారెడ్డిపల్లి గ్రామాల్లో పట్టా, ప్రభుత్వ భూముల్లోఎటువంటి మైనింగ్, రెవెన్యూ శాఖల నుంచి అనుమతులు లేకుండా ఖనిజ సంపదను అక్రమార్కులు కొల్లగొడుతున్నారు. గ్రామాల్లో సమీపంలోని ప్రభుత్వ అటవీ భూముల్లో రాత్రి వేళల్లో భారీ యంత్రాలతో ఖనిజాన్ని బయటకు తీసి కొన్ని మైన్ల పేరుతో పరిమిట్లను పొంది టిప్పర్ల ద్వారా పలు ప్రాంతాలకు తరలిస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో తెల్లరాయి ఖనిజం విలువ ఒక టన్ను రూ.20నుంచి రూ.30వేల వరకు ఉండటంతో అక్రమార్కులు ప్రభుత్వ భూములు ఎక్కడ కనిపించినా వదలకుండా యధేచ్చగా తెల్లబంగారాన్ని దోచేస్తున్నారు. అలాగే కొంత మంది అక్రమార్కులు మైనింగ్ లీజు యార్డులను ఏర్పాటు చేసుకుని అనుమతులు ఉన్న మైనింగ్ నుంచి తెల్లరాయి యార్డులకు తెచ్చుకోవాల్సి ఉన్నప్పటికి ప్రభుత్వ భూముల్లో ఉన్న ఖనిజాన్ని దోచేసి అక్రమంగా యార్డులకు ఖనిజాన్ని తరలిస్తున్నారు. అంతే కాకుండా కొంత మంది పట్టా, ప్రభుత్వ భూముల్లో ఉన్న తెల్లరాయికి సంబంధించి రైతులకు ఒక టన్నుకు రూ.1500 నుంచి రూ.2వేల వరకు ఇస్తూ తెల్లరాయిని యార్డులకు అక్రమంగా తరలిస్తున్నారు. ఈ తెల్లరాయి తవ్వకాలపై చర్యలు తీసుకోవాల్సిన రెవెన్యూ, మైనింగ్ అధికారులు నెలనెల యార్డుల వద్ద నుంచి సుమారు రూ.20వేల చొప్పున లంచాలు తీసుకొని లక్షల్లో అవినీతికి పాల్పడుతూ అక్రమార్కులకు సహకరిస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీ గండికొడుతూ వారి జేబులను నింపుకుంటున్నారని గట్టిగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఓ పక్క సైదాపురం పోలీసులు అక్రమ తెల్లరాయి తవ్వకాలు నిర్వహిస్తున్న వారిపై దాడులు చేస్తూ సీజ్ చేస్తున్నప్పటికీ రెవెన్యూ, మైనింగ్ అధికారులు మాత్రం కనీసం చర్యలు తీసుకోకపోవడంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా తహశీల్దార్ కార్యాలయం పూర్తిగా అవినీతి మయంగా మారిందని, ఆ కార్యాలయానికి సమస్యలపై వెళ్లాలంటే ఖచ్చితంగా జేబులో డబ్బులు ఉండాల్సిన పరిస్థితి నెలకొందని ప్రజలు ఆరోపణలు వినిపిస్తున్నారు. ముఖ్యంగా గ్రామ రెవెన్యూ అధికారులు అంతా తహశీల్దార్ కార్యాలయంలోనే తిష్ట వేయడంతో గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూముల్లో యధేచ్చగా అక్రమ తెల్లరాయి రవాణా నిర్వహిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వానికి ఎటువంటి రాయితీలు చెల్లించకుండా నిర్వహిస్తున్న అక్రమ తెల్లరాయి తవ్వకాలపై జిల్లా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## బుచ్చి నగరపాలక పంచాయితీలో 32 తీర్మానాలు ఆమోదం



**బుచ్చి ఆగష్టు 18 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలకం పంచాయితీ సాధారణ సమావేశం ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజమురళీ అధ్యక్షతన నిర్వహించారు. మొత్తం 33 తీర్మానాలకు గాను 32 తీర్మానాలు కౌన్సిల్ ఆమోదించినట్లు కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతు మున్సిఫల్ కార్యాలయం భవనానికి నిధులు మంజురు అయ్యాయయని మరికొద్దిరోజులలో భవన నిర్మాణాం ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. 33 తీర్మానాలలో ఒక్క తీర్మానం వీధికుళాయిలు తొలగించే విషయం ఆమోదం చెందలేదని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు కొన్ని సమస్యలు లేవనెత్తగా వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. బస్టాండ్ సెంటర్‌లో ఆటోలు ఇష్టాను సారంగా పెడుతున్నారని దానిని పరిష్కరించాలని కోరగా సిఐ ,ఎస్ఐతో మాట్లాడతానిని కమీషనర్ హామి ఇచ్చారు. వైస్ ఛైర్‌పర్సన్ కోటంరెడ్డి లలితారెడ్డి, వైస్ ఛైర్మన్ షేక్ షాహుల్, కౌన్సిలర్లు పుట్టా లక్ష్మీకాంతమ్మ, బెల్లం మల్లారెడ్డి, యానాదిరెడ్డి, శ్రీదేవి, చీర్ల ప్రసాద్‌యాదవ్, శివకుమార్‌రెడ్డి, కంఠా అనంతరమ్మ, షేక్ షకిలాబేగం, రాచూరు సత్యనా రాయణ, కోఆప్షన్ మెంబర్ షేక్ ఇర్షాద్, షేక్ అల్లాబక్ష, టిడిపి కౌన్సిలర్ తాళ్ల వైష్ణవి తదితరులు హాజరైయ్యారు.

## ప్రధాన రహదారుల్లో వీధి లైట్లు ఏర్పాటు చేయండి

**బిట్రగుంట, ఆగస్టు 18 ప్రభాతవార్త** బోగోలు మేజర్ పంచాయతీలో తహశీల్దార్ కార్యాలయం నుండి బోగోలు వరకు, కప్పరాళ్ళతిప్ప నుండి ఇబ్రహీంపేట వరకు, కొత్తూరు నుండి కొండబిట్రగుంట వరకు, కొండ బిట్రగుంట నుండి ముంగమూరు క్రాస్‌రోడ్డు వరకు వీధి లైట్లు ఏర్పాటు చేయాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. తహశీల్దార్ కార్యాలయం నుండి బోగోలు వరకు మార్గమధ్యంలో జగనన్న కాలనీలు నిర్మాణంలో వున్నాయని కాలనీల కోసం విద్యుత్ సౌకర్యం నిమిత్తం స్తంభాలు వేసి ట్రాన్స్‌ఫారం కూడా బిగించి వున్నారని తెలిపారు. అదే విధంగా తిప్ప నుండి ఇబ్రహీంపేట వరకు గతంలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి వీధి లైట్లు వెలుగుతుండేవని ప్రస్తుతం వీధి లైట్లు వెలగకపోవడంతో అంధకారం నెలకొని వుందని ప్రజలు పేర్కొన్నారు. మరోమార్గంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి గుడికి వెళ్లే మార్గంలో కొత్తూరు నుండి కొండబిట్రగుంటకు, కొండబిట్రగుంట నుండి ముంగమూరు క్రాస్‌రోడ్డు వరకు వీధి లైట్లు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుందన్నారు. ఈ ప్రాంతాలలో వీధి లైట్లు లేకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలు, విష క్రిముల బెడద తీవ్రంగా వుందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. సంబంధిత శాఖ వారు వీధి లైట్లు ఏర్పాటు చేయడంతో పాటు ఇక్కడ అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పోలీసులు నిఘా కూడా పెట్టాల్సిన అవసరం ఎంతైనా వుంది.

## దివ్యాంగుల లోన్లు ఈ నెల 31వ తేది వరకు పొడిగింపు



**కావలి రూరల్, ఆగస్టు 18 ప్రభాతవార్త** దివ్యాంగులకు ఇచ్చే వ్యక్తిగత లోన్లు ఈ నెల 16వ తేది నుండి 31వ తేది వరకు పొడిగించారని జాతీయ దివ్యాంగుల హక్కుల వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి, విభిన్న ప్రతిభావంతుల తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మండవ వెంకట్రావు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడారు. దివ్యాంగుల లోన్లకు సంబంధించి అర్జీలు నెల్లూరు దివ్యాంగుల కార్యాలయంలో అందజేయలని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క దివ్యాంగుడు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దివ్యాంగుల విజ్ఞప్తి మేరకు లోన్లు ఈ నెల 31వ తేది వరకు పొడిగించారని తెలిపారు. ఈ లోన్లకు 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వరకు వయసు వుండాలని తెలిపారు. 50 వేల నుండి 10 లక్షల వరకు లోను సౌకర్యం వుంటుందని తెలిపారు. లక్ష పైన తీసుకునే వారు 5 శాతం వ్యక్తిగత వాటా అని తెలిపారు. ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, 40 శాతం వున్న సదరన్ ధృవీకరణ పత్రం, కుల సర్టిఫికేట్, ఇతర ధృవీకరణ పత్రాలను జత చేసి ఇవ్వాలన్నారు. బియంఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ వారు ఉచితంగా ట్రైనింగ్ కూడా ఇవ్వడం జరుగుతుందని ఈ అవకాశాన్ని దివ్యాంగులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## జలదంకి గిరీష్ మృతదేహానికి నివాళులర్పించిన మాలేపాటి




**కావలి, ఆగస్టు 18 ప్రభాతవార్త** కావలి పట్టణ 8వ వార్డుకు చెందిన బియ్యం వ్యాపారి జలదంకి గిరీష్ గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు శుక్రవారం వారి నివాసానికి వెళ్లి గిరీష్ మృతదేహం సందర్శించి పూలమాల వుంచి నివాళులర్పించారు. ఆయన మృతికి సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలేపాటి వెంట కావలి టిడిపి నాయకులు పోతుగంటి శ్రీకాంత్, పట్టణ ముస్లిం మైనార్టీ విభాగం అధ్యక్షులు సయ్యద్ అబ్దుల్ రహీం, 8వ వార్డు పార్టీ అధ్యక్షులు వెలుపు మోహన్, గునుపూడి సురేష్, తదితరులు వున్నారు.

## టీడీపీ పాలనలోనే దళితులను నిర్లక్ష్యం చేశారు



**తోటపల్లిగూడూరు, ఆగష్టు 18, ప్రభాతవార్త** మండల కేంద్రంలో శుక్రవారం వైసీపీకి చెందిన దళిత నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. టీడీపీకి చెందిన దళిత నాయకులు వీలుకానిపల్లిలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో చేసిన ఆరోపణలను ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ పాలనలో దళితులను నిర్లక్ష్యం చేసిన సంఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు. దళిత నాయకులు వాస్తవాలు తెలుసుకోకుండా కులాల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆరోపించారు. తనపై మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఎస్టీ కేసు పెట్టడాన్ని సీనియర్ వైకాపా దళిత ఈదూరు రమణయ్య దుయ్యబట్టారు. అదే విధంగా తోటపల్లికి చెందిన రామాచార్యులపై అటెంప్ట్ మర్డర్ ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టడాన్ని దళిత నేతలు ఈ సందర్భంగా ప్రస్తావించారు. తోటపల్లిగూడూరు మండలంలో వైకాపా పాలనలో దళితులకు సంపూర్ణ రక్షణ ఉందన్నారు. చిల్లకూరు సుధీర్‌రెడ్డి ఉప్పల శంకరయ్య గౌడ్‌తో పాటు వైకాపా నాయకులు తమకు అండగా ఉన్నారని దళితుల సంక్షేమం కోసం మంత్రి కాకాణి అండదండలు పుష్కలంగా ఉన్నాయని, రానున్న ప్రభుత్వం వైకాపా ప్రభుత్వం అని నేతలు స్పష్టం చేశారు. బహిరంగ చర్చకు తాము స్దిదమని టీడీపీ దళిత నేతలను హెచ్చరించారు. ఈ సమావేశంలో సీనియర్ వైకాపా దళిత నేత ఈదూరు రమణయ్యతో పాటు ఎంపీటీసీ రాయపు శీనయ్య, బల్లి చంద్రశేఖర్, ముసలి పరందామయ్య, కాని తిరుపతయ్య, పాకం ప్రవీణ్, మూగ ధనంజయ్, రాయపు నరసింహ, విడవలూరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష్మీ కుబేర డాలర్ల పూజ



**కోవూరు , ఆగస్టు 18 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న గ్రామ దేవత నాగవరపమ్మ దేవస్థానంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా అమ్మవారికి 1008 లక్ష్మీ కుబేర డాలర్లతో ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాధం సుబ్బరామయ్య పర్యవేక్షణలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాత:కాలమునే అమ్మవారికి అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహి చారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా అమ్మవారు పసుపు కొ మ్ముల అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిర్మాణాలు మరింత వేగవంతం కావాలి



**కోవూరు , ఆగస్టు 18 ప్రభాతవార్త :** పంచాయతీ రాజ్ శాఖ ద్వారా కోవూరు మండలంలో జరుగుతున్న పలు నిర్మాణ పనులు మరింత వేగవంతం కావాలని ఎంపీడీవో శ్రీహరి పేర్కొన్నారు. కోవూరులోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఆయన పంచాయతీరాజ్ ఏఈ పరమేశ్వరలింగంతో ఈ అభివృద్ధి పనులపై ప్రత్యేకంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న గ్రామ సచివాలయాలు ఆర్‌బీకేలు, పీపుల్స్ క్లినిక్ నిర్మాణాలు వేగవంతం అయ్యేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా గ్రామ సచివాలయం పరిధిలో మంజూరైన సిమెంట్ రోడ్లు, సైడ్ కాలువల నిర్మాణాలు కూడా సకాలంలో పూర్తిచేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్షలో ఈవోపీఆర్డీ ఆదినారాయణరావు, పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, తదితరులు ఉన్నారు.

## పోలింగ్ ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు



**పాటూరు(కోవూరు ), ఆగస్టు 18 ప్రభాతవార్త :** కోవూరు మండలం పాటూరు పంచాయతీకి సంబంధించిన 2వ వార్డు ఎన్నికలకు సంబంధించి జరుగుతున్న ఏర్పాట్లను కోవూరు సీఐ రామ కృష్ణారెడ్డి, ఎంపీడీవో శ్రీహరిలు పరిశీలించారు. మొత్తం ఈవార్డుకు సంబంధించి 331 ఓట్లు ఉన్నాయని, దీనికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేయడం జరిగిందన్నారు. శనివారం ఈ వార్డుకు సంబంధించి ఎన్నిక ప్రక్రియ ప్రారంభం అవుతుందని, ఉదయం 7 గంటల నుంచి 1 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, 2 గంటల తరువాత కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం అవుతుందన్నారు. పోలింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు.

## రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి



**కోవూరు , ఆగస్టు 18 ప్రభాతవార్త :** విజయవాడలో ఈ నెల 21,22 తేదీల్లో జరిగే రాష్ట్ర మహాసభలను పూర్తిస్థాయిలో విజయవంతం చేసేలా ఉద్యోగులు సమిష్టి కృషి చేయాలని కోవూరు తాలూకా ఏపీఎన్జీవో ప్రెసిడెంట్ దిలీప్, కోవూరు సబ్ ట్రెజరీ అధికారి కిరణ్‌లు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం వారు కోవూరు ఎంపీడీవో శ్రీహరి, సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ విజేత, ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో జ్యోతిలను కలిసి రాష్ట్ర మహాసభలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ ఏపీ ఎన్జీవో మహాసభలకు హాజరయ్యే ఉద్యోగులకు 3 రోజుల పాటు జరిగే స్పెషల్ క్యాజువల్ లీవ్ ఇవ్వడం జరిగిందని, దీనిని దృష్టిలో పెట్టుకుని ఉద్యోగులు విజయవాడ మహాసభలకు విరివిగా రావాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఏపీఎన్జీవో కోవూరు తాలూకా కోశాధికారి కోటేష్, కార్యవర్గ సభ్యులు నరసింహులు, ప్రభావతి, శ్రీహరి, ప్రభాకర్, కోవూరు తాలూకా ఎన్జీవో శాఖ ఉపాధ్యక్షుడు దయాకర్, తదితరులు ఉన్నారు.

## విద్యార్థులలో రక్తదానంపై అవగాహన కల్పించేందుకే బ్లడ్ గ్రూపింగ్



**కావలి, ఆగస్టు 18 ప్రభాతవార్త** విద్యార్థులలో రక్తదానంపై అవగాహన కల్పించేందుకే 10కె బ్లడ్ గ్రూపింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు కావలి రోటరీ క్లబ్ అధ్యక్షులు చెన్నంశెట్టి దినేష్ తెలిపారు. కావలి గాయత్రి నగర్‌లోని నలంద ఇంగ్లీషు మీడియం హైస్కూలులో శుక్రవారం ఉచిత రక్తనిర్ధారణ పరీక్షలు, రక్తదానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నలంద విద్యాసంస్థల డైరెక్టర్, రొటేరియన్ యం.డి.వసీమ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో దినేష్ మాట్లాడారు. రెడ్‌క్రాస్ రక్తకేంద్రం సహకారంతో 10 వేల మంది విద్యార్థులకు రక్తగ్రూపు నిర్ధారణ పరీక్షలు నిర్వహించి రక్తదానంపై అవగాహన కల్పిస్తామన్నారు. రోటరీ క్లబ్ రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ కె.మాధవరెడ్డి మాట్లాడుతూ రక్తానికి ప్రత్యామ్నాయం లేదని, రక్తం చెట్ల నుండి ఉత్పత్తి కాదన్నారు. మనిషికి మనిషే రక్తం ఇవ్వాలన్నారు. రక్తం, రక్తదానంపై విద్యార్థి దశలోనే అవగాహన పెంచుకోవాలని కోరారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ యం.డి.వసీమ్ జన్మదినం సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో 200 మంది విద్యార్థులకు రక్తగ్రూపు నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. రొటేరియన్లు గోపీకృష్ణ, ఒరుగంటి వెంకటేశ్వర్లు, పొబ్బా సాయివిఠల్, మొగల్ సలీంబేగ్, జె.మల్లికార్జునరావు, రెడ్‌క్రాస్, నలంద సిబ్బంది పాల్గొన్నారు.

## మాదిగల రాజకీయ చైతన్య ర్యాలీ విజయవంతం చేయండి



**నెల్లూరుటౌన్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** ఈ నెల 20వ తేదీన నెల్లూరు నగరంలో నిర్వహించనున్న మాదిగల రాజకీయ చైత న్య ర్యాలీని అధిక సంఖ్యలో జిల్లా వ్యాప్తంగా ఉన్న మాదిగలు పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా సీమాంధ్ర ఎమ్మార్పీ యస్ వ్యవస్థాపక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పందిటి సుబ్బయ్య కోరారు. శుక్రవారం సాయంత్రం ఆయన మాట్లాడుతూ ప్రత్యే కించి నెల్లూరు జిల్లాలోని మాదిగలు అన్ని రంగాల్లోనూ వెనుక బడి ఉన్నారన్నారు. ఈ ర్యాలీని పెద్ద ఎత్తున విజయవంతం చేసేందుకు ముమ్మర ప్రచారం చేపట్టడం జరిగిందన్నారు. ఎస్సీల్లోని ఒక సామాజిక వర్గానికి మాత్రమే అన్ని రాజకీయ పార్టీలు ప్రాధాన్యత కల్పిస్తున్నారన్నారన్నారు. మాదిగలను ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2024 ఎన్నికల్లో మాదిగల బలం ఏమిటో నిరూపిస్తామన్నారు. 20న నెల్లూరు నగరంలోని ఏబీఎం కాంపౌండ్ నుంచి మాదిగలు భారీ సంఖ్యలో ర్యాలీగా బయలుదేరి వీఆర్‌సి సెంటర్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు చేరుకుంటుందని, అక్కడ అంబేద్కర్‌కు ఘన నివాళి అర్పించిన అనంతరం సభ జరుగుతుందన్నారు. ఈ ర్యాలీకి జిల్లా నలుమూలల నుంచి అన్ని మాదిగల సంస్థలు అనుబంధ సంస్థలకు చెందిన ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పార్టీలకతీతంగా పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు.

## పాలిగ్రానైట్ షాప్‌ను ప్రారంభించిన ఎంపిపి



**ఆత్మకూరు, ఆగస్ట్18ప్రభాతవార్త:** పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మీనర్సింహ పాలీగ్రానైట్‌షాపును ఆత్మకూరు మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. చెర్లోయడవల్లి గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు, సుబ్బారావులు పట్టణంలోని మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఈ షాపును ఆత్మకూరు 13వ వార్డు కౌన్సిలర్ టి.తిరపతమ్మ హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మకూరు ప్రాంతంలో మొదటిసారిగా ఇటువంటి నూతన టెక్నాలజీతో ప్రవేశపెడుతున్న ఈ వ్యాపారం విజయవంతంగా నిర్వహించాలనివారు ఆశీర్వదించారు. ఈషాపును చెర్లోయడవల్లి మాజీ సర్పంచ్ విజయభాస్కర్‌రెడ్డి, షాపు నిర్వాహకుల సన్నిహితులు, బంధువులు, మిత్రులు పాల్గొన్నారు.

## వాలంటీర్ల వ్యవస్థతో సమస్యలు పరిష్కారం



**వరికుంటపాడు, ఆగష్టు 18 ,ప్రభాతవార్త :** వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్నామని ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని గణేశ్వరపురం సచివాలయం పరిధిలో ఎంపిటిసీ సభ్యురాలు సృజన ఆధ్వర్యంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్య అథిధిగా పాల్గొన్న ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి కి గజమాలతో ,తప్పెట్ల, బాణా సంచా మోతలతో ఘన స్వాగతం పలికారు. స్థానిక సచివాలయంలో వాలంటీర్లు సచివాలయ సిబ్బంది తో సమీక్ష నిర్వహించారు. అనంతరం రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వమించారు. గణేశ్వరపురం గ్రామంలో గడప గడప తిరిగి సంక్షేమ పథకాలు అందాయా లేదా ప్రజలను అడిగి తెలుసుకుంటూ, సంక్షేమ పథకాల కరదీపికలను అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సీ కాలనీ లో సిమెంటు రోడ్లు నిర్మించాలనీ, వీధి దీపాలను ఏర్పాటు చేయాలనీ మేకపాటి రాజగోపాల్ రెడ్డి విన్నవించుకున్నారు. స్పందించిన ఆయన సమస్యలను పరిష్కారిస్తానని హామి ఇచ్చారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థ ద్వారా ఆదర్శవంతమైన పాలనసాగిస్తున్నారన్నారు. గ్రామంలో జరిగిన కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమములలో ఎంపిడిఓ విజయ్‌భాస్కర్ రావు, ఎపియం వైనారూత్, సర్పంచ్ వడ్లపల్లి తిరుపతయ్య, స్థానిక వైసిపి నేతలు బాదం నారాయణరెడ్డి, బాదం సురేష్ రెడ్డి, భాస్కర్‌రెడ్డి, జెడ్పిటిసి రావెళ్ళ నాగేంద్ర, వైస్ ఎంపీపీ లు దేవనబోయిన మధు, చెంచల మధు, మండల కన్వీనర్ అంద్రా బాలగురవారెడ్డి, సొసైటి అధ్యక్షులు గుంటుపల్లి రామాంజనేయులు, మాజీ ఎయంసి ఛైర్మన్ షేక్ అలీ అహ్మద్, మాజీ మండల కన్వీనర్లు మందలపు తిరుపతినాయుడు, గంగవరపు పుల్లయ్యనాయుడు, మాజీ సొసైటి అధ్యక్షుడు కామెపల్లి వెంకటరత్నం, సర్పంచ్‌లు కొండెపోగు దిలీప్‌కుమార్, వెంకటేశ్వర్లు రెడ్డి, సుబ్బారెడ్డి, యరమల ప్రభాకర్, నాగరాజు నేతలు జక్కం శ్రీనివాసులు రెడ్డి, తోడెందుల నరసింహరావు, మేకల పోలయ్య, పంచాయతీ కార్యదర్శి సమీర్‌శర్మ, ఇతరశాఖల అధికారులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్‌ఎఫ్‌డిసి రుణాల గడువు పెంచడం పట్ల హర్షం



**నెల్లూరుటౌన్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో అర్హులైన దివ్యాంగులకు జాతీయ ఆర్థిక అభివృద్ధి సంస్థ (ఎన్‌హెచ్‌ఎఫ్‌డిసి) రుణాలకు దరఖాస్తులు చేసుకునేందుకు ఈ నెల 31 వరకు గడువు పెంచడం పట్ల నవ్యాంధ్ర వికలాంగ హక్కుల సేవా సమితి అధ్యక్షులు షేక్ కాలేషా హర్షం వ్యక్తంచేశారు. శుక్రవారం సాయంత్రం ఆయన మాట్లాడుతూ రుణాలు పొందేందుకు దరఖాస్తులు చేసుకునేందుకు ఈ నెల 16వ తేదితో గడువు ముగిసిందన్నారు. ఈ నేపథ్యంలో సమచారం తెలియక అర్హులైన దివ్యాంగులు కొంతమంది గడువు లోపు దరఖాస్తులు చేసుకోలేకపోయారన్నారు. ఇదే విషయాన్ని దరఖాస్తు చేసుకోలేని వారు నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి దృష్టికి తీసుకురావడం జరిగిందని తెలిపారు. దీంతో తాము సత్వరమే స్పందించి దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడీకి గడువు పెంచడం జరిగిందని కాలేషా అన్నారు. ఈ విషయంలో పూర్తి స్థాయిలో సహకరించిన జిల్లా జాయింట్ కూర్మనాథ్ మరియు జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు అక్బర్ అలీలకు నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి తరపున కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. ఇప్పటివరకు రుణాలు దరఖాస్తు చేసుకోని లబ్దిదారులు ఈ నెల 31 వ తేదీ లోపల దరఖాస్తులు చేసుకుని పెంచిన గడువును సద్వినియయోగం చేసుకోవాలని కోరారు.

## ఎన్‌హెచ్‌ఎఫ్‌డిసి రుణాల దరఖాస్తు గడువు పెంపు

**నెల్లూరుటౌన్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులు ఎన్‌హెచ్‌యఫ్‌డిసి రుణాల మంజూరు కొరకు దరఖాస్తు చేసుకొనుటకు గడువును ఆగస్టు 31వ తేది వరకు పొడిగించడం జరిగిందని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విభిన్న ప్రతిభావంతులు మరియు వయో వృద్ధుల సహాయ సంస్థ అధికారి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఆసక్తి గల దివ్యాంగులు నిర్ణీత దరఖాస్తును జిల్లా వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకుని దరఖాస్తును పూరించి సంబంధించి ధృవపత్రములలో ఈ నెల 31వ తేదీ లోపు సహాయ సంచాలకులు/ జిల్లా మేనేజర్, ఆం.ప్ర విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధులు సహాయ సంస్థ/ సంక్షేమ శాఖ వనంతోపులోని కార్యాలయం నందు సమర్పించగలరని ఆ ప్రకటనలో కోరారు. మరిన్ని వివరాలకు 99493 43671 అనే ఫోన్ నెంబరును పని వేళలలో మాత్రమే సంప్రదించగలరని సంస్థ జిల్లా మేనేజర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## అయ్యప్పస్వామి ఆలయానికి ముఖద్వారం ఏర్పాటు



**నంగం ఆగష్టు 18 ప్రభాతవార్త** మండలకేంద్రమైన శివాలయంలోని ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న అయ్యప్పస్వామి ఆలయానికి శనివారం ముఖద్వారం ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు మాగంగిరి తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే చర్యలు తప్పవు



**ఉదయగిరి ఆగష్టు 18 ప్రభాతవార్త** ఉదయగిరి మండల సర్కిల్ పరిదిలో సిఐ వి గిరిబాబు, ఆటో వాలాలకు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతు జిల్లాలో ఆటోల ప్రమాదాలు ఎక్కువ అవుతున్న తరుణంలో జిల్లా ఎస్పి తిరుమలేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరు యూనిఫాం ఖచ్చితంగా దరించి లైసెన్స్‌లు ,ఇన్సూరెన్స్ పేపర్లు ఖచ్చితంగా కలిగి ఉండాలని తెలిపారు. ఆటోలకు చైనా లైట్లు, సౌండ్ సిస్టాలు పెట్టి ప్రయాణికులకు ఇబ్బంది కరంగా ఉండకూడదని తెలిపారు. ముఖ్యమంగా ఆటోలలో ప్రయాణించే మహిళల పట్ల విద్యార్దినుల పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తే కేసు నమోదు చేసి కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు. ఆటోలలో స్దాయికి మించి ప్రయాణికులను ఎక్కించి అతి వేగంతో ఆటోలు నడపరాదని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో ఉదయగిరి ఎస్ఐ ఇంద్రసేనారెడ్డి, కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమించి ఆటోలు నడిపితే చట్టపరమైన చర్యలు

**కావలి, ఆగస్టు 18 ప్రభాతవార్త** ఆటో డ్రైవర్లు నిబంధనలు అతిక్రమించి ఆటోలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కావలి డిఎస్పీ యం.వెంకట రమణ తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. కావలి ఉదయగిరి బ్రిడ్జి సెంటర్‌లో శుక్రవారం ఆటో డ్రైవర్లకు డిఎస్పీ వెంకట రమణ కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడారు. ఆటో డ్రైవర్లు ప్రతి ఒక్కరు యూనిఫారం ధరించాలన్నారు. డ్రైవింగ్ లైసెన్సు, ఆటోకి సంబంధించిన డాక్యుమెంట్స్ వుంచుకోవాలన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలలో ఎక్కించరాదన్నారు. అతి వేగంగా ఆటోలు నడపరాదని తెలిపారు. ఈ సూచనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆటో డ్రైవర్లను డిఎస్పీ వెంకట రమణ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కావలి ఒకటవ పట్టణ సిఐ కె.శ్రీనివాసరావు, రెండవ పట్టణ సిఐ ఎ.సుధాకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైసిపి నాయకులు గిరి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి



**కావలి, ఆగస్టు 18 ప్రభాతవార్త** కావలి పట్టణ 9వ వార్డు వైసిపి నాయకులు జలదంకి గిరి గుండె పోటుతో మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసు కున్న కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమా ర్‌రెడ్డి శుక్రవారం వారి నివాసానికి వెళ్లి గిరి మృ తదేహంపై పూలమాల వుంచి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మె ల్యే వెంట వైసిపి నాయకులు తోట శ్రీహరి తదిత రులు పాల్గొన్నారు.

## మండలానికి 170.28 కోట్లు సంక్షేమ నిధులు పంపిణీ



**కోవూరు , ఆగస్టు 18 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారంతో పూర్తయిందని వైసీపీ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఈ నాలుగేళ్ల కాలంలో ప్రజలకు అర్హతను బట్టి కోవూరు మండలంలోని 16 సచివాలయాల పరిధిలో 170.28 కోట్ల ప్రజలకు లబ్ది చేకూరిందని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది ఒక చరిత్ర అని 16 సచివాలయాల పరిధిలో 24,411 గడపలు పూర్తి చేయడం జరిగిందన్నారు. భగవంతుని ఆశీస్సులు, ప్రజల దీవెనలు అన్ని శాఖల అధికారులు సచివాలయ ఉద్యోగులు వలంటీర్లు, స్థానిక సంస్థల ప్రజాప్రతిని ధులు సహకారంతో విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో 80 సచివాలయాల పరిధిలో ఇప్పటివరకు 94,327 గడపలు పూర్తిచేయడం జరిగిందన్నారు. ప్రతి గ్రామంలో రోడ్లు , డ్రైన్ల నిర్మాణానికి ఒక్కొక్క సచివాలయానికి 20 లక్షల మేర నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి ఏది చేసినా అది ఒక చరిత్రే అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. మనసున్న మారాజు జగన్‌మోహన్‌రెడ్డి అని, రాష్ట్రం ఒక వైపు లోటు బడ్జెట్‌లో ఉన్నా చెప్పిన మాట ప్రకారం నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. కోవూరు మండలంలో ఒక్కొక్క సచివాలయానికి 20 లక్షల మేర 3.20 కోట్ల మేర నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. గతంలో ఇటువంటి పరిస్థితి లేదని, జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ఇటువంటి సంక్షేమ పథకాలు రానున్న రోజుల్లో మరెన్ని వస్తాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అనంతరం మహిళలు పెద్ద ఎత్తున పూలవర్షం కురిపిస్తూ గుమ్మడికాయలు దిష్టి తీసి ఆయనను స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ తిరిగి బుక్‌లెట్‌లు అందజేశారు. రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణరెడ్డి మండల పరిషత్ అధ్యక్షురాలు టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, జెడ్పీటీసీ శ్రీలత , కోవూరు సర్పంచ్ వై. విజయ, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీహరి, సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జునరెడ్డి, రాష్ట్ర బొందిలి సంఘం కార్పొరేషన్ చైర్మన్ కిషోర్‌సింగ్, మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి,నల్లపరెడ్డి రాహేన్‌రెడ్డి, ఏపీఎంలు వెంకటస్వామి, , పంచాయతీ కార్యదర్శి శివకుమార్, వైసీపీ నేతలు అత్తిపల్లి అనూప్‌రెడ్డి, జుబేర్‌బాషా, వెంకటరమణారెడ్డి, సచివాలయ కన్వీనర్ కె. ప్రసాద్,వైసీపీ మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్, గంగవరం సర్పంచ్ లక్ష్మీకుమారి, మోషా, శివకుమార్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు విజయసేనారెడ్డి, శ్రీధర్, రాజగోపాల్, శివకుమార్‌రెడ్డి, వంశీ, నాగరాజు, శ్రీనివాసులురెడ్డి, తదితరులు ఉన్నారు.

## పశు సహాయకుల్లో మరింత అవగాహన పెంచేలా దృష్టి




**కోవూరు , ఆగస్టు 18 ప్రభాతవార్త :** రైతు భరోసా కేంద్రాల్లో పనిచేసే పశు సంవర్ధక శాఖకు సంబంధించిన పశు సహాయకుల్లో ఆ శాఖకు సంబంధించిన విషయాలపై వారిలో మరింత అవగాహన పెంచేలా సంబంధిత ఆర్‌బీకేల పరిధిలోని పశు వైద్యులు ప్రత్యేక దృష్టి పెట్టాలని పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎం. నాగ మణి అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పశు సంవర్థక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కార్యాలయంలో శుక్రవారం సబ్ డివిజన్ పరిధిలోని రెండు మండలాలకు సంబంధించిన పశు వైద్యులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి పశు వైద్యుడు వారి పరిధిలోని ఆర్‌బీకేలను ఆకస్మికంగా తనిఖీ చేసి పశు సహాయకుల్లో మరింత బాధ్యత పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్‌బీకేల్లో వారికి అందజేసిన రిజిస్టర్లలో సక్రమంగా నిర్వహించేలా వారికి అవగాహన పెంచాలన్నారు. క్రమం తప్పకుండా గ్రామీణ ప్రాంతాల్లో పశు రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రభుత్వం అందిస్తున్న పథ కాలపై వారిలో అవగాహన పెంచేలా దృష్టి పెట్టాలన్నారు. ఆర్‌బీకేలో పనిచేస్తున్న పశు సహాయకులు ప్రభు త్వం వారికి నిర్దేశించిన విధులను బాధ్యతలను సక్రమంగా నిర్వహించేలా తగు చర్యలు తీసుకోవాల్సిన అవ సరం ఉందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ వారీగా పనితీరుపై సమీక్షించారు. అనంతరం అదే ప్రాంగణంలో ఉన్న నియోజకవర్గ పశువులకు సంబంధించిన ల్యాబ్‌ను నిశితంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్లు డాక్టర్ సురేష్, డాక్టర్ కృష్ణమౌర్య, పశు వైద్యులు డాక్టర్ జేవీ చంద్రమోహన్, డాక్టర్ బి. ప్రీతి, డాక్టర్ ఎస్‌కే షబానా, డాక్టర్ పి. వాణి శంకర్, ఏవో సజ్జాద్, తదితరులు ఉన్నారు.

## రాష్ట్రంలో సంక్షేమాభివృద్ధి బాబుకు, పవన్‌కు కనిపించడం లేదు



**కోవూరు , ఆగస్టు 18 ప్రభాతవార్త :** రాష్ట్రంలో గత నాలుగేళ్లుగా జరుగుతున్న అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలు ఏ ఒక్కటి కూడా చంద్రబాబుకు, పవన్‌కళ్యాణ్‌కు కనిపించడం లేదని, వారికి కళ్లు ఉన్నా చూడలేని పరిస్థితిలో ఉన్నారని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ఎద్దేవా చేశారు. కోవూరులోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఇందిరా క్రాంతి పథం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఓర్చుకోలేక చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లు కుట్రలు, కుతంత్రాలకు తెర లేపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం వారి పార్టీలో ఉనికి కాపాడుకునేందుకు చౌకబారు విమర్శలు చేసూనత ఆకలం వెల్లదీస్తున్నారన్నారు. గతంలో ఎన్నడూ లని విధంగా కనీవినీ ఎరుగని రీతిలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయడం ఐకేపీ ఉద్యోగులకు 23 శాతం జీతాలు పెంచడం ఒక చరిత్రే అన్నారు. గత 20 సంవత్సరాలుగా ఐకేపీలో పనిచేస్తున్న ఉద్యోగులు ముఖ్యమంత్రి ఇంత ఎత్తున జీతాలు పెంచడం వారిలో ఆనందం వెల్లి విరిసిందన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పరిపాలనలో ఐకేపీ సిబ్బంది హెచ్‌ఆర్ పాలసీ చేయడం అందుకు బడ్జెట్ కూడా కేటాయించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వారు పడుతున్న కష్టానికి ప్రతిఫలంగా జీతాలు పెంపుదల చేసి వారి హృదయాల్లో నిలిచిపోయారన్నారు. గత 20 ఏళ్లుగా పనిచేస్తున్న వీరికి కేవలం వైసీపీ ప్రభుత్వంలో మాత్రమే న్యాయం జరగడం ఒక చరిత్ర అన్నారు. దేశం మొతనతం ఆంధ్ర వైపు చూస్తున్నా కళ్లున్న చంద్రబాబు, పవన్‌కు అవి కనబడలేదన్నారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణరెడ్డి మండల పరిషత్ అధ్యక్షురాలు టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, జెడ్పీటీసీ శ్రీలత , కోవూరు సర్పంచ్ వై. విజయ, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీహరి, సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, రాష్ట్ర బొందిలి సంఘం కార్పొరేషన్ చైర్మన్ కిషోర్‌సింగ్, మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి,నల్లపరెడ్డి రాహేన్‌రెడ్డి, ఐకేపీ ఏరియా కోఆర్డినేటర్ లలిత, ఏపీఎంలు వెంకటస్వామి, రుక్మిణి, హరి,మదన్‌మోహన్, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, వైసీపీ నేతలు అత్తిపల్లి అనూప్‌రెడ్డి, జుబేర్‌బాషా, వెంకటరమణారెడ్డి, సచివాలయ కన్వీనర్ కె. ప్రసాద్,వైసీపీ మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్, గంగవరం సర్పంచ్ లక్ష్మీకుమారి, మోషా, శివకుమార్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు విజయసేనారెడ్డి, శ్రీధర్, రాజగోపాల్, శివకుమార్‌రెడ్డి, వంశీ, నాగరాజు, శ్రీనివాసులురెడ్డి, తదితరులు ఉన్నారు.

## ఓటర్ వెరిఫికేషన్‌పై దృష్టి సారించండి



**నెల్లూరు ఆగస్టు 18, ప్రభాతవార్త-వైద్యం** ఓటర్ వెరిఫికేషన్‌పై ప్రతి ఒక్కరు దృష్టి పెట్టాలని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని 13వ డివిజను యల మావారిదిన్నెలో ఇంటింటికి ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమంలో పొంగూరు నారాయణ, ఆయన కుమార్తె సింధూర పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ ఓటర్ వెరిఫికేషన్‌లో కొన్ని చోట్ల చనిపోయిన వారి పేర్లు తొలగించడం లేదని, మరికొన్ని చోట్ల కొత్త ఓట్లు నమోదు చేయడం లేదన్నారు. మార్పులు చేర్పులకు ఇంకా సమయం ఉన్నందున వాటిని దగ్గరుండి చూసుకోవాలని ఆయన కోరారు. క్షేత్రస్థాయిలో టీడీపీ బలంగా ఉందన్నారు. క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, బిఎల్‌ఏలు పరిశీలిస్తున్నారని పేర్కొన్నారు.

## విశ్వకర్మ యోజనకి కేంద్రం ఆమోదం



**నెల్లూరు ఆగస్టు 18, ప్రభాతవార్త-వైద్యం** భారత ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో విశ్వకర్మ యో జన పథకానికి ఆమోదం తెలపడం సంతోషదాయకమని భారతీయ జనతా పార్టీ విశ్వకర్మ యోజన సెల్ జిల్లా కన్వీనర్ ఆర్కాట్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని గిడ్డంగివారి వీధిలోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్కా ట్ మాట్లాడుతూ విశ్వకర్మ యోజన పథకం ద్వారా కులవృత్తులు చేసుకునేవారి నైపుణ్యాన్ని మరింత మెరుగుపరుచుకునేందుకు ఒక్కొక్కరికి లక్ష తొలి విడతలో అందించనుందని, దానికి ఏడాదికి 5శాతం వడ్డీ మాత్రమే చెల్లిస్తే సరిపోతుందన్నారు. నెలకు రూ.417లు చెల్లిస్తే సరిపోతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినా ఇవ్వకపోయినా కేంద్రం ఏడాది పొడవునా ఈ రుణాలను అందిస్తుందన్నారు. ఈ పథకాన్ని విశ్వకర్మ జయంతి సందర్భంగా సెప్టెంబర్ 17న కేంద్రం ప్రారంభిస్తుందన్నారు. కేంద్ర అమలు చేస్తున్న కొన్ని సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వాలు తమ పథకాలుగా అమలు చేయడం సిగ్గుచేటన్నారు. విశ్వకర్మ యోజనతో నైపుణ్యం పెరగడమే కాకుండా వారి ఆర్థిక స్థితిగతులు, జీవన విధానాలు మెరుగుపడతాయన్నారు. రాష్ట్రం ఈ పథకాన్ని అమలు చేసి సకాలంలో అందించాలన్నారు. ఈ పథకంతో అన్నిరకాల చేతివృత్తుల వారికి ఎం తో ఉపయోగమన్నారు. ఇలాంటి పథకాన్ని దూరదృష్టితో ఆలోచించి ప్రవేశపెట్టిన నరేంద్రమోదీకి కృతజ్ఞతలు తెలిపారు.

## వైకాపా లో మరోసారి భగ్గుమన్న విభేధాలు ....

### అసహనం వ్యక్తం చేసిన సమన్వయకర్త మేకపాటి

**వరికుంటపాడు, ఆగష్టు 18 ,ప్రభాతవార్త :** అధికార వైసిపి లో ఉన్న వర్గ విభేధాలు మరో సారి నియోజకవర్గ సమన్వయకర్త ఎదుటే భగ్గుమన్నాయి.మండలంలోని గణేశ్వరపురం గ్రామంలో గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమానికి రెండూ వర్గాలు కలిసి వచ్చాయనే ఆనందం గంటల వ్యవధిలోనే తీవ్రస్థాయికి ఒకరి ని ఒకరు దూషించుకునే స్థాయికి చేరింది.కార్యక్రమము జరిగిన సమీప గ్రామాలైన తూర్పు రొంపిదోడ్ల ,టి.కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన నేతలు వర్కులు కేటాయింపు కోరకు గోడవ పడినట్లు సమాచారం.వివాదం జరిగిన సమయంలో నియోజకవర్గ సమన్వయకర్త అక్కడే ఉండడం,వరికుంటపాడు మండలంలో వర్గ విభేధాలు ఏలా ఉంటాయో ఆయనే స్వయంగా వీక్షించడంతో ఆగ్రహానికి గురైన ఆయన ఇరు వర్గాలపై ఆసహనం వ్యక్తం చేస్తూ,ఇక పై మీ మండలంలో అడుగు పెట్టనంటూ ఆక్రోసాన్ని వెళ్లగక్కారు.

## టిడిపితోనే నియోజకవర్గ అభివృద్ధి



**వింజమూరు, ఆగస్ట్18ప్రభాతవార్త:** తెలుగుదేశంపార్టీతోనే ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమని ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావ్ పేర్కొన్నారు.శుక్రవారం మండలంలోని తమిదపాడు గ్రామంలో సుమారు 50కుటుంబాల వారు తెలుగుదేశంపార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈసందర్భంగా బొల్లినేని మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందంటే తెలుగుదేశం హయాంలోనే నన్నారు.ఈ ప్రాంత అభివృద్ధికి తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అహర్నిశలు కృషి చేశానన్నారు. సోమశిల నుండి కావలి వరకు కాలువ ఏర్పాటుకు 140కోట్ల రూపాయలను నిధులు మంజూరు చేసి కాలువ పనులు పూర్తి చేయడంతో నేడు 1000క్యూసెక్కుల నీరు ఆప్రాంతానికి వస్తుందన్నారు. నియోజకవర్గంలో టిడిపి హయాంలోనే రెండు నేషనల్ హైవేలు మంజూరయ్యాయరు. నేడు రోడ్డు నిర్మాణపనులు పూర్తికావడంతో నేషనల్‌హైవేకు ఇరువైపులా ఉన్న భూముల ధరలు ఆకాశాన్నంటుతున్నాయన్నారు. రైతులకు సుమారు వెయ్యికోట్ల రూపాయల ఆదాయం పొందుతున్నారన్నారు. గతంలో స్వంతంత్రం వచ్చినప్పటి నుండి నియోజకవర్గానికి 6సబ్‌స్టేషన్‌లు మాత్రమే ఉన్నాయని, టిడిపి హయాంలో 8సబ్‌స్టేషన్‌లను తేవడంతో నియోజకవర్గంలో కరెంటు కోతలు లేవన్నారు.ఎంతోమందికి ఉపాది కూడా పొందారన్నారు. ఉపాది పొందిన వారినుండి ఒక్కపైసాకూడా ముట్టలేదనా న్నరు. గతంలో ఈప్రాంతంలో ఏపని చేయాలన్నారు. వైసిపి నేతలకు ముడుపులు చెల్లించాల్సి వచ్చేందన్నారు. కొండాపురం మండలంలో కామధేను ఏర్పాటుతో ఈప్రాంతం దక్షిణభారతదేశంలోనే గుర్తింపు పొందిందన్నారు. గతంలో జరిగిన పొరపాట్లు జరగకుండా నేతలందరిని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానన్నారు. 2024ఎన్నికల్లో ఉదయగిరి నియోజకవర్గంలో ఉద యగిరి కోటపై తెలుగుదేశం జెండా రెపరెపలాడుతుందన్నారు. తాను ఇటీవల చేపట్టిన నియోజకవర్గ పర్య టనలో ఏప్రాంతంలో చూసినా అధికారపార్టీపై విసుగు చెంది ఉన్నారన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా టిడిపి కి పట్టం కట్టే ందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గొంగటి రఘునాధరెడ్డి, మార్కెట్‌కమిటీ మాజీ చైర్మెన్ దంతు లూరి వెంకటేశ్వ రరావ్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు, మాజీ కన్వీనర్ గూడా నర సారెడ్డి, మండాది చినరాఘవరెడ్డి, పెదరాఘవరెడ్డి , కోడూరు నాగిరెడ్డి, కొండపల్లి వెంకటేశ్వర్లు, యారం కృష్ణయ్య, సిఎం ఖాజావలి, మంచాల శ్రీనివాసులునాయుడు, పాములపాటి మాల్యాద్రి , ఇతర నాయకులు పాల్గొన్నారు.

## వివాహ నలుగు మహోత్సవానికి హాజరైన మాజీమంత్రి ఆనం



**అనంతసాగరం, ఆగస్ట్18ప్రభాతవార్త:** అనంతసాగరం మండలం బొమ్మవరం గ్రామం అగ్రహారంలో టిడిపి సీనియర్ నాయకులు కాసా పెదసూరా రెడ్డి మనుమరాలు సౌమ్య వివాహ నలుగు మహోత్సవానికి శుక్రవారం మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి , రాష్ట్ర టిడిపి ఆర్గనైజింగ్ కార్యదర్శి గూటూరు మురళీకన్నబాబు హాజరై నూతన వధువును ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావ్, అనంతసాగరం మండల టిడిపి అధ్యక్షుడు సడ్డా రవీంద్రారెడ్డి ,మండల టిడిపి నాయకులు పాతపాటి మధుసూధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక చర్యలు తీసుకోండి



**ఆత్మకూరు, ఆగస్ట్18ప్రభాతవార్త:**ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రతి మండలంలో ప్రజలు తెలుపుతున్న రెవె న్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి జిల్లా కలెక్టర్‌ను కలిసి విన్నవించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఎం.హరినారా యణన్‌ను , జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్ లను కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో ఆత్మకూరు ఆర్‌డిఒ, నియోజక వర్గంలోని అన్ని మండలాల తహసిల్దా ర్‌లు, వైసిపి నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలసి నియోజక వర్గంలో గుర్తించిన రెవెన్యూ సమస్యలను వివరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు నియో జకవర్గంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పర్యటిస్తున్న సమయంలో ప్రజలు ఎ క్కువగా రెవెన్యూ సమస్యలను తమ దృష్టికి తెచ్చారని ఇందుకోసం సర్వే నిర్వహించి జాబితాలను సిద్ధం చేసి రాష్ట్ర రెవెన్యూ శాఖామంత్రి ధర్మాన ప్రసాదరావ్ దృష్టికి తీసుకెళ్ళామని, జిల్లా ఉన్నతాధికారులు సైతం ఈ సమస్యలపై చొరవచూపి త్వరగా పరిష్కరించేలా చూడాలన్నారు. అసైన్‌మెంట్ పట్టాలు మంజూరు విష యంలో అర్హులైన వారికి భూమిపై సాగుచేసుకుంటుంటే వారికి భూములు మంజూరు చేయించే విధంగా చూ డాలని కలెక్టర్‌కు విన్నవించారు. నియోజకవర్గంలో రెవెన్యూ సమస్యల పరిష్కారంపై జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఎమ్మెల్యే కోరగా కలెక్టర్ స్పందించి అన్ని సమస్యలను పరిష్కరించేలా చూస్తామన్నారు.

## సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి



**నెల్లూరు అర్బన్, ఆగష్టు 18, ప్రభాతవార్త** శాసనసభ్యులు అధికారుల దృష్టికి తీసుకు వచ్చిన రెవెన్యూ సమ స్యల నిబంధనల ప్రకారం పరిష్కారానికి చర్యలు తీసుకో వాలని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ నియో జకవర్గ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఛాంబర్‌లో శుక్రవారం కావలి నియోజకవర్గంలో రెవె న్యూ సమస్యలపై ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ సమస్యలపై ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, ఆర్డీఓ సీనానాయక్ సమక్షంలో నియోజ కవర్గం లోని రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కావలి ఎమ్మెల్యే నియోజకవర్గంలో రెవెన్యూ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ కావలి నియోజక వర్గంలో భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని సూచించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పర్యటనల్లో ఆయన దృష్టికి వచ్చిన సమస్యలను, రెవెన్యూ అధికారుల దృష్టికితీసుకువచ్చినప్పుడు సత్వరమే స్పందించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. భూసమస్యల పరిష్కారం కోసం వచ్చే రైతులకు వీఆర్వోలు, సర్వేయర్లు అవగాహన కల్పించి సహకరిస్తే గ్రామ స్థాయిలోనే పరిష్కారం అవుతాయని కలెక్టర్ అన్నారు. గ్రామ స్థాయిలోనే సమస్యలు పరిష్కరించే విధంగా వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లకు తగిన ఆదేశాలు ఇవ్వాలని తహాశీల్దార్లకు సూచించారు. కుటుంబ వారసులకు ముటేషన్స్ జారీ చేయడంతో రైతులను ఇబ్బందులు పెట్టవద్దన్నారు. అసైన్‌మెంట్ భూములకు సంబంధించి భూమి మీద ఉన్న వారికి నిబంధనల ప్రకారం పట్టాదారు పాస్‌పుస్తకాలు ఇవ్వాలన్నారు. చుక్కల భూములు రెగ్యులరైజ్ చేసిన తర్వాత నోషనల్ ఖాతా ఉంటే వాటికి సంబంధించిన ప్రతిపాదనలు జిల్లా కలెక్టర్‌కు ఈనెల 25లోగా పంపాలని సూచించారు. భూములకు సంబంధించిన కోర్టు కేసులుంటే గవర్న మెంట్ ప్లీడరు సహకారంతో కౌంటర్ దాఖలు చేయాలన్నారు. కావలి నియోజకవర్గంలోని తహాశీల్దార్లు పాల్గొన్నారు.

## పవన్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటూ లక్ష కుంకుమార్చన



**నెల్లూరు, ఆగస్టు18 ప్రభాతవార్త-విద్య** రానున్న ఎన్నికల్లో తమ అధినేత పవన్‌కళ్యాణ్‌ను గెలిపించుకుని ముఖ్యమంత్రిని చేసుకోవటమే తమ ధ్యేయమని జనసేన జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్‌చెన్నారెడ్డి పేర్కొ న్నారు. మొదటి శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని జనసేన అధినేత ముఖ్యమంత్రి కావాలని కాంక్షిస్తూ నగరంలోని స్థానిక నవాబుపేటలోని ఆర్యవైశ్య మహలక్ష్మీ అమ్మవారి ఆలయంలో లక్ష కుంపుమార్చనను పార్టీ నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మనుక్రాంత్ మాట్లాడుతు ఎన్నికల్లో విజయం సాధించటానికి నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయ్యాలని పిలుపునిచ్చారు. స్థానిక సమ స్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇసూ్త ప్రజలతో మమేకం కావాలని కోరారు. అనంతరం నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు మాట్లాడుతు తమ అధినేతకి రాజ్యాదికారం కావాలని, ముఖ్యమ ంత్రి అవ్వాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించటం జరిగిందన్నారు. తమ పార్టీ మీద ఉన్న ఆప్యాయతతో అనేకమంది ఆర్యవైశ్య మహిళలు స్వచ్ఛందంగా వచ్చి లక్ష కుంకుమార్చలో పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో తమ విజయం తధ్యమని దీమా వ్యక్తంచేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు సుందర్‌రామిరెడ్డి, జిల్లా కార్యదర్శి షేక్.ఆలియా, నగర నా యకులు వెంకటేష్ గాదంశెట్టి, శ్రీకాంత్, సౌమ్య, తదితరులు పాల్గొన్నారు.

## పేదలలో నాయకత్వం పెరగాలి



**పొదలకూరు ఆగష్టు 18 ప్రభాతవార్త** పేద ప్రజలలో న్యాయం ,ధర్మం, ఇమిడి ఉంటుందని వాళ్లలోని నాయకత్వం పెరిగిన రోజు నిరంకుశత్వం అన్యాయాలు అక్రమాలు ఆగుతాయని మాజీ ఐఎఎస్ అధికారి విజయ్‌కుమార్ అభిప్రాయం వ్యక్తం చేశారు.పొదలకూరు పట్టణంలో ఐక్యతా విజయపథం పేరుతో ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాల్గోన సందర్బంగా ఆయన మాట్లాడుతు పేద ప్రజలు బలపడాలంటే నిరంకుశత్వ నాయకులను ఎదుర్కొని మనలో మనం ,మనకోసం మనం అనే నినాదాన్ని ఆలోచించి దుర్మార్గులను దూరంగా పెట్టి అన్యాయాలను ఎదుర్కొంటు పేద ప్రజల నుండి నాయకుడ్ని తయారు చేసి సమాజంతో పోటి పడాలని,పేదలనాయకుడు బలపడాలని ఇందుకోసం ప్రతి ఒక్కరు పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. పేదరికం విముక్తే జేయమని అన్నారు.ఈకార్యక్రమంలో ఆయనతోపాటు గ్రామీణ ఎస్‌సి,ఎస్‌టి నాయకులు పాల్గోన్నారు.

## డాక్టర్ జన్మదినవేడుకల్లో ప్రముఖులు



**వింజమూరు, ఆగస్ట్ 18ప్రభాతవార్త:** వింజమూరు లోని ప్రముఖ చిన్నపిల్లల వైద్యనిపుణుడు డాక్టర్ మాశిలామణి తనయుడు డాక్టర్ ప్రశాంత్, కుమార్తె ప్రతికామణి జన్మదిన వేడులకు ప్రముఖ నాయకులు హాజరయ్యారు. శుక్రవారం సాయంత్రం డాక్టర్ మాశిలామణి స్వగృమంలో జరిగిన జన్మదినవేడులకు ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి , ఆయన తనయుడు అభిన వరెడ్డి, కాకర్ల చారిటబుల్‌ట్రస్ట్ చైర్మెన్ కాకర్ల సురేష్, వివిధ పార్టీల నాయకులు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈప్రాంతంలో సుమారు 4దశాబ్దాల నుండి ఈప్రాంతంలో వైద్యుని గా ప్రారంభించి ఈప్రాంతంలోనే హాస్పెటల్ నిర్మించి ప్రతి కార్యక్రమంలో పార్టీలకతీతంగా అందర్నికలుపుకొని వెళుతూ పేదల డాక్టర్‌గా నిలిచాడన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు.